తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 181
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 01-02-2024

జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన
జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
email: jayabherinews@
gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

## జయభేరి అక్షర తూటా

తెలంగాణ రాష్ట్రంలోగ్రామ సర్పంచ్ ల
గడువు కాలం ముగిసి పోయింది...
మరి సంక్షేమ పథకాలను ఎలా అమలు చేస్తారో...

పాపం ఇప్పటికే గత ప్రభుత్వం లో సర్పంచ్ లకు
ఇంకా నిధులు మంజూరు కాలేదు...
అప్పులతో ఇప్పటికే సర్పంచ్ ల భాధలు
వర్ణనాతీతంగా మారే...

ప్రతీ పక్షంలో ఉన్న నాయకులేమో మాతప్పు కాదంటారు...
అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి
అదీ మీ తప్పే అంటున్నారు...

రెండిటి మధ్య రేవడి వంతుగా మారిపోయే
గ్రామ సచివాలయ సర్పంచ్ ల బ్రతుకు...
జర వాళ్ళని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు సార్..!

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889




# బడ్జెట్ కు వేళయోరా...

2 లో



**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 31**

ఆఖరి దఫా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వచ్చే పార్లమెంట్ సమావేశాల నాటికి కొత్త సభ్యులు, కొత్త ప్రభుత్వ కొత్త మంత్రిమండలి కొలువు దీరి ఉంటుంది. అందుకే ఫిబ్రవరి 9 వరకు జరిగే ఈ సమావేశాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందులోనూ ఈ సమావేశాల్లోనే బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టబోతున్నారు. అయితే ఇది పూర్తి స్థాయి బడ్జెట్ కాదు. ఉదయం 11 గంటలకు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం తన ఆఖరి తాత్కాలిక బడ్జెట్ను ఫిబ్రవరి ఒకటిన పెట్టనుంది. పెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాబట్టి ఈసారికి ఆర్థిక సర్వే సభ ముందు ఉంచడం లేదని కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. దీంతో గురువారం నేరుగా 2024, 25 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభ ముందు ఉంచబోతున్నారు.

## కేటీఆర్ స్థానాన్ని భర్తీ చేస్తున్న శ్రీధర్ బాబు



**జయభేరి, హైదరాబాద్, జనవరి 31:**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హైదరాబాద్ అల్లకల్లోలం అవుతుంది. పరిశ్రమలు రావు. ఐటీ కంపెనీలు బెంగళూరు తరలి పోతాయి. అల్లర్లు, గొడవలు పెరుగతాయి.. బీఆర్ఎస్ ఉంటేనే ఉద్యోగులకు, సెటిలర్లకు రక్ష.. ఇదీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమైన మంత్రి, ఐటీ శాఖ మాత్యులుగా ఉన్న కల్వకుంట్ల తారకరామారావు చేసిన ప్రచారం. ఐటీకి తానే ఓ బ్రాండ్ అంబాసిడర్ అన్నట్లుగా ప్రచారం చేసుకున్న కేటీఆర్ను అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఐటీ ఉద్యోగులు మర్చిపోయేలా చేశారు.. ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు. డిసెంబర్ 7న మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారిలో ఉన్నత విద్యావంతుడు అయిన శ్రీధర్బాబుకు సీఎం రేవంత్రెడ్డి కీలకమైన ఐటీ, పరిశ్రమల శాఖను కేటాయించారు. గతంలో రెండుపర్యాయాలు మంత్రిగా పనిచేసిన శ్రీధర్బాబు.. వివాద రహితుడు. సాఫ్ట్గా పనిచేసుకోపోతారన్న గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరిన నెల రోజులకే దావోస్లో నిర్వహించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు వెళ్లిన సీఎం రేవంత్ తన వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబుతోపాటు అధికారులను తీసుకువెళ్లారు. అక్కడ పది రోజులపాటు ఉన్న సీఎం, మంత్రి.. దాదాపు 60కిపైగా కంపెనీల ప్రతినిధులను కలిశారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. కొన్ని కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు.తెలంగాణ ఐటీ మంత్రి అంటే కేటీఆర్ అన్న గుర్తింపును రీప్లేస్ చేసేలా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్, ఐటీ మంత్రి శ్రీధర్బాబుపై బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు. కానీ వాటిని సీఎం, మంత్రి పెద్దగా

మిగతా 2 లో




## తెరపైకి సోమేష్ ఆస్తుల చిట్టా...

**జయభేరి, హైదరాబాద్, జనవరి 31:**

తీగలాగితే డొంక కదిలింది. శివ బాలకృష్ణ అక్రమాస్తులను కదిలిస్తే తాజాగా మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఆస్తుల చిట్టా తెరపైకి వచ్చింది. ఎకరాకు కోటి పలికే భూములను ఆరేళ్ల కిందట అతి చౌకగా కొనేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫార్మాసిటీ మాటున క్విడ్ ప్రో కో వ్యవహారం ఉందా? అనుమానాలు సరే అసలు నిజాలేంటి? మాజీ సీఎస్ సోమేష్కుమార్ యాచారం భూములపై ఫోకస్ పెట్టింది ఏసీబీ.

మిగతా 2 లో



## మ్యూజిక్ టిచర్ నుంచి డ్రగ్స్ వరకు.. లావణ్య స్టోరీ

**జయభేరి, హైదరాబాద్, జనవరి 31:**

నార్సింగి డ్రగ్స్ కేసు రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలను పోలీసులు పేర్కొన్నారు. డ్రగ్స్ తో పట్టుబడ్డ యువతి విజయవాడ నుంచి ఉన్నత చదువులు కోసం హైదరాబాద్ వచ్చిన లావణ్య అని వివరించారు. నటనపై మక్కువతో టాలీవుడ్ లో ఛాన్సుల

మిగతా 2 లో

## టేకులగూడెం లో భారీ కూంబింగ్

**జయభేరి, సుక్మా :**

సుక్మాబీజాపూర్ సరిహద్దు టేకులగూడెం అటవీ ప్రాంతంలో భద్రతాదళాలు భారీ ఎత్తున గాలింపు లు చేపట్టాయి. బుధవారం పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి చెందారు. 14 మంది జవాన్లకు గాయాలు అయ్యాయి. డీఆర్జీ, కోబ్రా దళాలు టేకులగూడెం సమీపంలోని జోనగూడఅలిగూడ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా ఘటన చోటు చేసుకుంది. ఎన్కౌంటర్లో ముగ్గురు జవాన్లు మృతి చెందగా గాయాలపాలైన జవాన్లను హెలికాప్టర్ ద్వారా రాయపూర్ తరలించారు. భద్రతా బలగాల కోసం బుధవారం టేకులగూడెంలో కొత్త క్యాంపును ప్రారంభించారు. 2021 వ సంవత్సరంలో ఇదే ప్రాంతంలో మావోయిస్టుల మెరుపు దాడిలో 23 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.



## ఎస్సైపై మహిళా కానిస్టేబుల్ పిర్యాదు

**జయభేరి, రాచకొండ :**

రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధి మేడిపల్లి ఎస్సై శివకుమార్ సివిల్ తగాదాల్లో తలదూర్చుతున్నడని మహిళా కానిస్టేబుల్ నాగమణి ఆరోపించింది. తమ ఇంటిని కబ్జా చేస్తున్నారంటూ మేడిపల్లి పోలీసులను ఆశ్రయించాను. అక్కడి ఎస్సై శివకుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ కబ్జా దారులకు సహకరిస్తున్నడని ఆమె ఆరోపించింది. కనీసం దర్యాప్తు చేయకుండా కేసులు నమోదు చేస్తున్నారంటూ కన్నీరు పెట్టుకుంది. ఎస్సై శివ కుమార్ వ్యవహారంపై రాచకొండ సీపీ విచారణ జరిపి న్యాయం చేయాలని కోరింది.

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ మాజీ విదేశాంగ మంత్రికి పదేళ్ళ జైలు శిక్ష



**జయభేరి, ఇస్లామాబాద్ :**

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్కు భారీ షాక్ తగిలింది. అతనికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది పాకిస్థాన్ కోర్టు. సైఫర్ కేసులో పాకిస్థాన్ తెహ్రీక్ఇఇన్సాఫ్ (పీటీఐ) వ్యవస్థాపకుడు ఇమ్రాన్కు శిక్ష ఖరారు చేసింది ప్రత్యేక కోర్టు. ఇమ్రాన్ ఖాన్తో పాటు, ఆ దేశ

మిగతా 2 లో

## డీఎస్సీకి ఏపీ కేబినెట్ ఆమోదం..!

- రేపట్నుంచి టెట్కు దరఖాస్తుల స్వీకరణ



**జయభేరి, అమరావతి :**

రాష్ట్రంలోని ఉపాధ్యాయ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. సుమారు 6 వేల పోస్టులను డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేసేందుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే ఈసారి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీని విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత టెట్ నిర్వహించి, ఆ తర్వాత డీఎస్సీ నిర్వహించనున్నారు...

రాష్ట్రంలోని ఉపాధ్యాయ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్న్యూస్ చెప్పింది. సుమారు 6 వేల పోస్టులను డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేసేందుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే

మిగతా 2 లో

## ఇవాళ్టి నుంచి కొత్త రూల్స్




**జయభేరి, ముంబై, జనవరి 31:**

క్యాలెండర్లో కొత్త నెల ప్రారంభం కాగానే, దేశవ్యాప్తంగా కొన్ని కొత్త రూల్స్ అమల్లోకి వస్తుంటాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి కూడా కొన్ని విషయాలు మారతాయి. వాటిలో.. కేంద్ర బడ్జెట్, NPS విత్డ్రా రూల్, సావరిన్ గోల్డ్ బాండ్ పథకం, స్టేట్ బ్యాంక్ హోమ్ లోన్ ఆఫర్ సహా చాలా విషయాలు ఉన్నాయి. ఈ మార్పులు మీ పొదుపు, పెట్టుబడులు, ప్రయోజనాల మీద ప్రభావం చూపొచ్చు. మీ ఇంటి బడ్జెట్ను పెంచొచ్చు. వాటి గురించి ముందే తెలుసుకుంటే, మీ పర్సుకు చిల్లు పడకుండా అడ్డుకోవచ్చు.

**ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్:**

మోదీ 2.0 హయాంలోని చివరి బడ్జెట్ ఇది. ఇది మధ్యంతర బడ్జెట్ అయినా, రాబోయే ఎన్నికల దృష్ట్యా కొన్ని ప్రోత్సాహక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. లేదా.. తాము మళ్లీ అధికారంలోకి వస్తే,

మిగతా 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## బడ్జెట్ కు వేళయోరా...

ఎన్నికల ముందు జరిగే సమావేశాలు కాబట్టి వ్యూహ ప్రతివ్యూహాలతో అధికార ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయి. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు, వివిధ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని విపక్షాలు సిద్ధమయ్యాయి. విపక్షాలపై పెడుతున్న కేసులు, జరుగుతున్న ఈడీ, సీబీఐ దాడులు ఇలా వాటన్నింటిపై నిలదీయాలని రెడీ అవుతున్నాయి. దీనిపై ఎక్కువ చర్చించేలా చేయాలని చూస్తున్నాయి. అదే టైంలో తాము చేసిన అభివృద్ధి పనులు, ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలపై ఎక్కువ చర్చ జరగాలని అధికార పార్టీ సంసిద్ధమైంది. పార్టీలు చేస్తున్న అవినీతి, వారి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అక్రమాలు ప్రజల ముందు ఉంచాలని చూస్తోంది. ప్రతి సమావేశానికి ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం ఆనవాయితీ. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్ష నేతలు పలు అంశాలను లేవనెత్తారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, వ్యవసాయ సంక్షోభం, జాతిపరంగా దెబ్బతిన్న మణిపూర్ పరిస్థితి వంటి అంశాలను ఈ సమావేశాల్లో లేవనెత్తుతామని కాంగ్రెస్ సీనియర్ నేత కె.సురేష్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నేతలు పార్లమెంటులో తాము లేవనెత్తాలనుకుంటున్న అంశాలను హైలైట్ చేశారు. ఫిబ్రవరి 9న ముగియనున్న 17వ లోక్సభ సమావేశాల ప్రధాన ఎజెండా రాష్ట్రపతి ప్రసంగం, మధ్యంతర బడ్జెట్ సమర్పణ, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన సమాధానం అని ప్రహ్లాద్ జోషి తెలిపారు. స్వల్పకాలిక సమావేశాల్లో ఏ అంశంపైనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. బడ్జెట్ సమావేశాలకు ప్రభుత్వానికి శాసనపరమైన ఎజెండా లేదని, రాష్ట్రపతి ప్రసంగం, ధన్యవాద తీర్మానంపై చర్చ, మధ్యంతర బడ్జెట్, జమ్ముకశ్మీర్ బడ్జెట్ సమర్పణపై ప్రధానంగా దృష్టి సారిస్తామని జోషి చెప్పారు. ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్, జనతాదళ్ యునైటెడ్ నేత రామ్ నాథ్ ఠాకూర్, తెలుగుదేశం పార్టీ నేత గల్లా జయదేవ్ తదితరులు ఈ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. అసోంలో రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై దాడి, దానిపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల అంశాన్ని లేవనెత్తానని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తరఫున హాజరైన కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. ఎగువ సభలో కాంగ్రెస్ ఉపనేత తివారీ మాట్లాడుతూ దేశంలో అప్రకటిత నియంతృత్వం రాజ్యమేలుతోందన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, రాష్ట్రీయ జనతాదళ్ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ వంటి ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపుల తర్వాత ఈ అంశాలను లేవనెత్తానని తివారీ చెప్పారు. ఈ సమావేశాల్లో చాలా మార్పులు చేశారు. జీరో అవర్, క్వశ్చన్ అవర్ను రద్దు చేశారు. మొదటి రోజు రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. తర్వాత సభ వాయిదా పడుతుంది. అనంతరం రెండో రోజు బడ్జెట్ ఉంటుంది కాబట్టి ఆరోజు కూడా వేరే కార్యకలాపాలకు ఆస్కారం ఉండదు. మూడో రోజు ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చ జరుగుతుంది. రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూకశ్మీర్ బడ్జెట్ను నిర్మలా సీతారామన్ లోక్సభలో ప్రవేశ పెట్టనున్నారు.

## తెరపైకి సోమేష్ ఆస్తుల చిట్టా...

సోమేష్కుమార్.. తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. అప్పట్లో సకల జనుల సమగ్ర సర్వేలో కీలకంగా వ్యవహరించారు. నిజానికి ఆయన ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి. కానీ తెలంగాణలోనే ఉండి కీలక పదవులు నిర్వహించారు. ఏపీకి వెళ్లాలని కోర్టు తేల్చి చెప్పింది. ఆ క్రమంలో ఆయన వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. తాజాగా యాచారంలో ఓ భూమి కొనుగోలుకు సంబంధించి సోమేష్ కుమార్ పై మళ్లీ తెరపైకి వచ్చింది. 25 ఎకరాల భూక్రయవిక్రయాల వెనుక క్విడ్ ప్రోకో వ్యవహారం ఉందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లిలో సోమేష్కుమార్ భార్య పేరిట రిజిస్ట్రేషన్ అయివున్న 25 ఎకరాలు భూమికి సంబంధించి ఏసీబీ దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఇటీవలే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ కేసు విచారణ క్రమంలో సోమేష్ కుమార్ యాచారం భూముల వ్యవహారం తెరపైకి వచ్చింది. హైదరాబాద్లో ఉన్న తమ ఇంటిని అమ్మి 2018లో యాచారంలో భూములు కొన్నామనేది సోమేష్ కుమార్ వెర్షన్. అయితే ఆ ఏరియాలో ఫార్మాసిటీ వస్తుందని ముందే తెలిసి ప్లాన్ ప్రకారం.. యాచారంలో భూములు కొన్నారనేది ఆరోపణ. నలుగురు రైతుల నుంచి ఎకరాకు రూ. 2 లక్షల చొప్పున అతి దక్కువ ధరకు 25 ఎకరాలు కొనుగోలు చేయడంతో క్విడ్ ప్రోకో జరిగిందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అంతేకాదు ధరణిలోకి 5,235 సర్వే నెంబర్ ఎలా వచ్చిందనేది మరో డౌట్. ఇక ఆ భూములను సేల్ డీడ్ ద్వారా కొన్నారా? లేదా సాదాబైనమా ద్వారానా? స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వెబ్సైట్లో క్రయవిక్రయాలకు సంబంధించి వివరాలున్నాయా? అన్నదానిపై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. అయితే సర్వీసులో ఉన్నప్పుడు కొనుగోలు చేశారు కాబట్టి..D.O.P.Tకి తన ఆస్తులకు సంబంధించి ఈ భూ వివరాలను అందించారా? లేదా? ఇలా అన్ని కోణాల్లో ఏసీబీ ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నాకే యాచారంలో భూమి కొన్నామంటున్నారు సోమేష్కుమార్. చూడాలి మరీ ఏసీబీ దర్యాప్తులో నిజా నిజాలు బయటకు వస్తాయో..? లేదో..?

## డ్రగ్స్ వరకు.. లావణ్య స్టోరీ

కోసం లావణ్య ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె మ్యూజిక్ టీచర్ గా పని చేస్తూ చిన్న సినిమాల్లో నటించినట్లు వెల్లడించారు. లావణ్య పలు చిన్న సినిమాల్లో కారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించినట్లు తెలిపారు. కొన్ని షార్ట్ ఫిలిమ్స్ లో కూడా హీరోయిన్ గా నటిస్తూ ఆమె జల్సాలకు అలవాటు పడ్డట్లుగా పోలీసులు రిమాండ్ రిపోర్టులో వివరించారు. నటనా రంగంలో ఉండడంతో ఒక హీరోకు పరిచయమై అతనికి లవర్ గా కూడా ఉంది. వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసు లో కూడా లావణ్య అనుమానితురాలుగా ఉన్నట్లు పోలీసులు వివరించారు. గత కొంత కాలంగా ఉనిత్ రెడ్డి ద్వారా డ్రగ్స్ ని తెప్పించుకుంటుందని పోలీసులు రిమాండ్ రిపోర్టులో రాశారు. ఆమెకు చాలామంది వీఐపీలతో పరిచయాలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. లావణ్యను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకుంటామని పోలీసులు వివరించారు. హైదరాబాద్ అడ్డాగా మరోసారి డ్రగ్స్ దందా గుట్టురట్టయింది. నార్సింగిలో సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసుల దాడుల్లో ఓ యువతి డ్రగ్స్ తో దొరికింది. ఆ యువతి టాలీవుడ్ యంగ్ హీరో ప్రేయసి అని పోలీసులకు ప్రాథమిక విచారణలో తేలింది. ఇదే కేసులో మరో యువకుడ్ని సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన లావణ్యకు రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అనంతరం పోలీసులు ఆమెను చంచల్ గూడ జైలుకు తరలించారు. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నార్సింగీలో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం అందింది. దాంతో SOT పోలీసుల టీమ్ అక్కడికి చేరుకుని ఓ యువకుడు, యువతిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 4 గ్రాముల MDMA డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వారిపై NDPS యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గోవా నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ తీసుకొచ్చినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఓ యువకుడి వద్ద నుంచి ఆ యువతి డ్రగ్స్ కొనుగోలు చేస్తుండగా పోలీసులకు అడ్డంగా దొరికిపోయింది.


## పదేళ్ళ జైలు శిక్ష

మాజీ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషీకి కూడా 10 సంవత్సరాల శిక్ష పడింది. అధికారిక రహస్యాల చట్టం కింద ఏర్పాటైన ప్రత్యేక కోర్టు ఇరువురు నేతలపై ఈ తీర్పు వెలువరించింది. పొరుగు దేశం పాకిస్థాన్లో 2024 ఫిబ్రవరి 8న సాధారణ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. ఈ ఎన్నికల్లో అనేక సవాళ్ల మధ్య ఇమ్రాన్ఖాన్ పార్టీ దూసుకుపోతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం ఆయనకు ఎన్నికల గుర్తు కూడా లేదు. వాస్తవానికి, సాంకేతికలిపి కేసు దౌత్య పత్రానికి సంబంధించిన విషయం. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఛార్జిషీటులో ఇమ్రాన్ ఖాన్ తిరిగి ఇవ్వలేదని ఆరోపించింది. అయితే ఆ పత్రంలో ఇమ్రాన్ ఖాన్ను వజీర్ఎఆజం అవుతారని అమెరికా నుండి బెదిరింపు ఉందని పిటిఐ చాలా కాలంగా వాదిస్తోంది. అంతకుముందు డిసెంబర్ 2023లో, దేశ అత్యున్నత న్యాయస్థానం ఇమ్రాన్ ఖాన్ తోపాటు షా మహమూద్ ఖురేషీల అరెస్టు అనంతరం బెయిల్ మంజూరు చేసింది. మాజీ విదేశాంగ మంత్రి విడుదల కూడా నిలిపివేసింది పాక్ సర్కార్. మే 9న మరో కేసులో అరెస్ట్ కావడమే ఇందుకు కారణం. ప్రస్తుతం ఇద్దరు నేతలు జైలులో ఉన్నారు. ఈ కేసులో మొదట ఈ ఇద్దరి పేర్లు అక్టోబర్ 2023లో కనిపించాయి. ఇద్దరు నేతలు సైతం ఈ తప్పును అంగీకరించలేదు. అప్పటి నుంచి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.

### కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# ప్రజా ఆరోగ్యం మెరుగుపడేదెలా!?

**తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఆరోగ్య డిజిటల్ సమాచార కార్డులు జారీ చేయాలని అందుకు సంబంధించిన ప్రొఫైల్ సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశాఖ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రజా ఆరోగ్య వ్యవస్థ మెరుగుదల? డిజిటల్ ఆరోగ్య సమాచార కార్డులు? ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వాటి సౌకర్యాలు? వాటికి కావలసిన బడ్జెట్? దీర్ఘకాలిక క్షేత్ర స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమాచారం? మూడంచెల ఆరోగ్య భద్రత? ఇలాంటి ఎన్నో విషయాల గురించి 'జయభేరి' ఎక్స్క్లూజివ్ గా అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...**




✍ జయభేరి, హైదరాబాద్ :

దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ ఆరోగ్య సమాచార కార్డులు అందివ్వడం ఇది విప్లవాత్మకమైన ప్రక్రియగా అభివర్ణించవచ్చు. నిజానికి భారతదేశంలోనే కాదు ఏ దేశంలో కూడా ప్రజా ఆరోగ్య సంరక్షణకు సంబంధించి డిజిటల్ ఆరోగ్య సమాచార కార్డులు లేవు. కేవలం యూరప్ లోని ఎస్టోనియా దేశంలో మొట్టమొదటిసారిగా ఈ ప్రయత్నం జరిగింది. నార్త్ యూరప్ లో ఉన్న ఈ చిన్న దేశం ప్రజా రక్షణ ఆరోగ్య వ్యవస్థ ప్రజా ఆరోగ్య పెరుగుదల కోసం అన్ని దేశాల కంటే ఈ దేశంలో 99 శాతం మంది ప్రజలకు డిజిటల్ ఆరోగ్య కార్డులు అందించి అనారోగ్య సమస్యను పూర్తిగా తుడిచివేసింది. తాజాగా ఇప్పుడు మన భారతదేశంలో మన రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ ఆరోగ్య సమాచార తక్షణమే అందివ్వాలని అందుకు తగిన ప్రొఫైల్ ని కూడా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డిజిటల్ ఆరోగ్య సమాచార ఐడి కార్డులు త్వరలో రానున్నాయి.

**డిజిటల్ ఆరోగ్య సమాచార కార్డులు ఇవి ఎలా పనిచేస్తాయి?**

డిజిటల్ ఆరోగ్య సమాచార కార్డులు ప్రజలకు అందివ్వడం ద్వారా రోగి యొక్క పూర్తి సమాచారం అందులో నిక్షిప్తంపబడి ఉంటుంది. అంతేకాకుండా గతంలో ఆ రోగికి ఎలాంటి జబ్బు చేసింది అప్పుడు ఏ మందులు వాడారు దానివల్ల ఆరోగ్యం ఎంత మెరుగుపడింది అనేటువంటి పూర్తి వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా దాచిపెడుతోంది. డిజిటల్ ఆరోగ్య సమాచార ఐడీ కార్డులో ఇలా రోగి వ్యక్తి యొక్క పూర్తి సమాచారం ఉండడంవల్ల, సమయం ఆదా అవుతూ ఖర్చు కూడా తగ్గే అవకాశం ఉంది. వ్యక్తి యొక్క ఆరోగ్య సమాచారం పాలసీని మెరుగుపరచడం ఒక కుటుంబం యొక్క ఆర్థిక బడ్జెట్ను అంచనా వేసుకునేలా ప్రతి కుటుంబం యొక్క ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచే విధంగా డిజిటల్ ఆరోగ్య సమాచార ఐడి కార్డులు పనిచేస్తాయి...

సమాజంలో అనేకమంది ప్రజలు రకరకాల జబ్బులతో బాధపడుతూ మందులు వాడి మెరుగుపడుతుంటారు. కానీ ఆరోగ్యం ఎప్పుడూ ఉన్నట్టు ఉండదు కదా అందుకని ఒక పాలసీని ఏర్పాటు చేసుకోవడం ద్వారా గతంలో రోగి ఏవేవి ఎక్కువగా మందులు వాడాడు ఎలాంటి చికిత్స తీసుకున్నాడు అనే వివరాలు అందులో ఉండడం వల్ల వెంటనే సరైన వైద్యం చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిస్థితి గురించి ఏ ప్రభుత్వాలు ఆలోచించనంతగా తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం ఇది ముమ్మాటికి అర్థదగ్గనీయమని చెప్పాలి. దేశంలో నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ సంజీవిని ఆయుష్మాన్ భారత్ ఇలా ఎన్ని ఉన్నప్పటికీ ప్రస్తుతం వాటి విధి విధానాల్లో కొంత జాప్యం జరిగి తక్కువ శాతం మేర ప్రజలకు ఆరోగ్యం వ్యవస్థ పని చేయడం వల్ల ఇంకా ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపరిచే అవసరం ఏర్పడుతుంది.

నిజానికి క్షేత్రస్థాయి ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ మెరుగుపరచడానికి మూడంచెల ఆరోగ్య వ్యవస్థ ఉంటుంది. మొదటిదిగా బేస్ లెవెల్లో పిఎస్సి సిఎస్సి లు ప్రాథమికంగా కిందిస్థాయిలో పనిచేస్తారు. రెండవదిగా సెకండరీ హెల్త్ సి హెచ్ సి ఏరియా హాస్పిటల్ జిల్లా హాస్పిటల్ నర్సింగ్ క్లినిక్స్ జిల్లాస్థాయి హాస్పటల్ సిబ్బంది పనిచేస్తాయి.. ఇక మూడవదిగా మెడికల్ కాలేజీలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లు ప్రభుత్వ వాటితో పాటు ప్రైవేటు రంగా హాస్పిటల్స్ మల్టీ నేషనల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కూడా పనిచేస్తాయి. ఇలా మూడంచెల ఆరోగ్య వ్యవస్థ పని చేసే ఈ క్రమంలో నూటికి 66% ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ పైనే ఈ ప్రభుత్వాలు దృష్టి సారించాలి...

ఉదాహరణకు తమిళనాడు, కేరళలో పి.హెచ్.సి వ్యవస్థ నిర్మాణాత్మకంగా పనిచేస్తూ కింది లెవెల్ లో ఉన్న పీఎస్సీలు సిహెచ్సిలు నర్సింగ్ క్లినిక్ జిల్లాస్థాయి హాస్పటల్లో మెరుగైన వైద్యం 24 గంటలు అందివ్వడం వల్ల అక్కడ రోగుల సంఖ్య కొంత తగ్గినట్టుగా సమాచారం... అందుకని ప్రాథమిక ప్రజారోగ్య వ్యవస్థ మెరుగుపడాలంటే మండల స్థాయిలో వైద్యుల కొరత ఉండకూడదు. పగలు సమయాల్లోనే కాకుండా రాత్రి వేళల్లో కూడా వైద్యం అందించడానికి 24 గంటలు డాక్టర్స్ కిందిస్థాయి ఆసుపత్రి సిబ్బంది ఫార్మా మెడికల్స్ డాక్టర్లు ఎక్కువగా పని చేయాలి. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లుగా ఎన్నికైన వాళ్ళు రూరల్ ప్రాంతాల్లో పనిచేయడానికి అంతగా సుముఖతతో లేరు. ఎందుకంటే పట్టణాల్లో నగరాల్లో ఎక్కువ ధనార్జనకు అలవాటు పడిపోయి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య వ్యవస్థ పై అంత దృష్టి కేంద్రీకరించడం లేదు. నిజానికి మన రాష్ట్రంలో 70 శాతం జనాభాకి 80 శాతం మంది డాక్టర్లు ఉండాలి. ఇది డబ్ల్యూహెచ్వో నిర్ణయం ప్రకారం ప్రతి 70 మందికి 80 మంది డాక్టర్లు ఉండాలి మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు.

నిజానికి ఎందుకు ఈ మాట చెప్తున్నాను అంటే గతంలో కోవిడ్ వచ్చిన సమయంలో ప్రపంచం మొత్తం కోవిడ్ తో అతలాకుతలం అయిపోయింది. ఈ నేపథ్యంలో మన దేశంలో మన రాష్ట్రంలో కూడా కోవిడ్ సమస్య ఎక్కువగా వచ్చిన సందర్భంలో ఆరు నుంచి తొమ్మిది నెలలు ఎక్కువగా ప్రజలు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో మెడిసిన్ తీసుకున్నారు. అంటే దాదాపు 80 నుంచి 90 శాతం వరకు ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యాన్ని అందించాయి... ఈ క్రమంలో ప్రవేటు ఆసుపత్రులు కూడా బాగానే పని చేశాయి.. కాబట్టి మన రాష్ట్రంలో డాక్టర్ల కొరత లేదని చెప్పాలి. ప్రజా ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచడానికి ముందుగా ఆరోగ్య వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను సరి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆరోగ్యశాఖలో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఆక్సిజన్ సమస్య, డాక్టర్లు, నర్సుల కొరత ఐసీయూ బెడ్ల సంఖ్య ఎక్కువగా లేకపోవడం, తాత్కాలికమైన బడ్జెట్ను పెడుతుండడం వల్ల ఆరోగ్య శాఖలో సరిగ్గా పనిచేసేందుకు కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్షన్స్ లేకపోవడం లోటుగా చెప్పుకోవచ్చు. బడ్జెట్ ఆరోగ్య వ్యవస్థ పై పెట్టే విషయంలో కేంద్ర స్థాయిలో 1.2 శాతం జిడిపిలో ఆరోగ్య శాఖకు కేటాయిస్తుంది కేంద్ర ప్రభుత్వం. అలాగే మన తెలంగాణ రాష్ట్రంలో గతంలో రెండు శాతం ఆరోగ్య శాఖ పై బడ్జెట్ను కేటాయించారు కానీ ఇప్పుడు నాలుగు శాతానికి మన రాష్ట్రంలో బడ్జెట్ పై నిర్ణయం తీసుకున్నారు. మనదేశంలోనే పాండిచ్చేరి ఢిల్లీ ఆయా రాష్ట్రాల్లో 80 శాతం పైనే బడ్జెట్ను కేటాయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న ఆయుష్మాన్ భారత్కు 600 కోట్ల నిధులను ఖర్చు చేస్తున్న అంటే దాదాపు 66% నిధులు వినియోగిస్తున్న సరైన వినియోగం కావట్లేదు. మనదేశంలోనే కాకుండా శ్రీలంకలోని అలాగే కేరళ రువ్వండ ఆయా రాష్ట్రాల్లో దేశాల్లో ఆదర్శంగా ఆరోగ్య వ్యవస్థ ప్రజా ఆరోగ్య రక్షణ వ్యవస్థ ఆదర్శంగా నిలుస్తున్నాయి. నిజానికి భారతదేశంలో బడ్జెట్ను పెట్టిన అంతా మాత్రమే కాకుండా ప్రజల జీవన విధానంపై వారి యొక్క ఆరోగ్యానికి సంబంధించి మెరుగైన విద్యా ప్రమాణాలు పెంచుతూ ప్రజా ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ఆయా మాధ్యమాల ద్వారా ప్రజలకు ఆలోచన కల్పించాలి..

జనాభాలను ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో అనగా ప్రతి వంద మందికి ఒక డాక్టర్ ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం మనదేశంలో ఆయుష్మాన్ భారత్ స్కీం పథకంలో ఎనిమిది వందల మందికి ఒక డాక్టరు ఉన్నారు. ఇక మన తెలంగాణ రాష్ట్రంలో 4 కోట్ల జనాభా గల తెలంగాణ రాష్ట్రంలో 40 వేల మంది డాక్టర్స్ ఉన్నారు.. ఇంకా రాబోయే కాలంలో ఎక్కువ మంది డాక్టర్లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి దాదాపు లక్ష 25 వేల మంది ప్రతి సంవత్సరం డాక్టర్లుగా తయారవుతున్నారు.. ఎందుకంటే ఇక్కడ బోధన సిబ్బంది క్వాలిటీ ప్రజా ఆరోగ్య వ్యవస్థ పై అవగాహన నేటి విద్యార్థుల్లో ఎక్కువగా కనిపిస్తుంది అది కారణంగా చెప్పవచ్చు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి థైరాయిడ్ సమస్యలు అటు పట్టణాల్లో రూరల్ లో ఎక్కువ మంది ప్రజలకు వచ్చే అవకాశం ఉంది అలాగే మలేరియా ఆయా ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో 50 శాతం వరకు ప్రజలు ఈ వ్యాధులతో బాధపడుతూ 90 శాతం మెడిసిన్ వాడుతున్నారని ఎన్హెచ్ఎం పిహెచ్ఎస్సి లెక్కల ప్రకారం తేల్చేసింది... అంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది గత ప్రభుత్వం. బస్తీ దవాఖానాల పేరుతో ఉపయోగకరంగా అర్బన్ ఏరియాలలో ప్రజా ఆరోగ్య వ్యవస్థపై దృష్టి సాధించడం వల్ల ప్రాథమిక దశలోనే ప్రజా ఆరోగ్యం నిలకడగా ఉంది. బస్తీ దవాఖానాల ద్వారా చాలామంది ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకున్నారు. అందుకని ఎప్పుడైనా సరే ప్రజా ఆరోగ్య రక్షణ వ్యవస్థ బలంగా ఉండాలి అంటే గ్రామీణ ప్రాంతాల్లో అక్కడి ప్రజలకు పూర్తిగా అవగాహన పెంచి సరైన మందులు అందిస్తూ 24 గంటలు డాక్టర్ల పర్యవేక్షణ ఉంటే కింది స్థాయి నుంచి ప్రజా ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరిచినట్లయితే క్షేత్రస్థాయిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం ఈసారి ప్రజా ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరిచే విధంగా డిజిటల్ ఆరోగ్య సమాచార ఐడి కార్డులను అందివ్వాలని అందుకు తగిన ప్రొఫైల్ ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఇవే డిజిటల్ ఆరోగ్య సమాచార కార్డులు అందిస్తే రాబోయే తెలంగాణలో ఆరోగ్య తెలంగాణగా మనం చూడవచ్చు....



...✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

## డీఎస్సీకి ఏపీ కేబినెట్ ఆమోదం..!

ఈసారి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీని విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత టెట్ నిర్వహించి, ఆ తర్వాత డీఎస్సీ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో టెట్కు ఫిబ్రవరి ఒకటి నుంచి ఇన్లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణరే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాత 10,15 రోజులు అటు ఇటుగా డీఎస్సీకి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. తొలుత టెట్ నిర్వహించి, ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందనే సంగతి తెలిసిందే. టెట్, డీఎస్సీ పరీక్షలను ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఏపీ జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ.. చివరి తేదీ ఇదే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ బుధవారం (జనవరి 31) నుంచి ప్రారంభం అవుతుంది. గత ఏడాది డిసెంబరు నెలాఖరున జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్లోని పోస్టులకు సంబంధించిన రోస్టర్ పాయింట్లు, ఇతర వివరాలను వెబ్సైట్లో పొందు పరిచినట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓ ప్రకటనలో తెలిపింది. దరఖాస్తుల స్వీకరణకు ఫిబ్రవరి 20 చివరి తేదీగా ప్రకటించింది.

## భర్తీ చేస్తున్న శ్రీధర్ బాబు

పట్టించుకోలేదు. తాము వచ్చిన పనిపైనే దృష్టిపెట్టారు. ఈ క్రమంలో రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తెచ్చే ఒప్పందాలు చేసుకున్నారు. 2024లో రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ఇక ఐటీ శాఖ మంత్రిగా దాదాపు పదేళ్లు ఉన్న కేటీఆర్, ఐటీకి తానే బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పుకునే తారక రామారావును మించి పెట్టుబడులు తెచ్చారు. ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ గరిష్టంగా 2023లో 20 వేల కోట్ల పెట్టుబడులకు మాత్రమే ఒప్పందాలు చేసుకున్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెల రోజులకే శ్రీధర్బాబు తెలంగాణకు రూ.40 వేల కోట్ల పెట్టుబడులను తీసుకురాగలిగారు. జెడ్డాలో జరిగిన పలు సమావేశాల్లో ఒక దిగ్గజ ఫుడ్ కంపెనీతో కూడా సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో భారీస్థాయిలో రెస్టారెంట్లు ఏర్పాటు చేసేందుకు సదరు కంపెనీ సుముఖత వ్యక్తం చేసింది. తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధిపై దావోస్ పర్యటనకు ముందే.. సీఎం రేవంత్రెడ్డి, మంత్రి శ్రీధర్బాబు సీఐఐ ప్రతినిధులతో చర్చలు జరిపారు.

## ఇవాళ్టి నుంచి కొత్త రూల్స్

జులైలో ప్రవేశపెట్టే సమగ్ర బడ్జెట్లో కురిపించే వరాల గురించి హింట్స్ అయినా ఇచ్చే ఛాన్స్ ఉంది. గత కొన్నేళ్లుగా మూలధన వ్యయం కోసం భారీగా కేటాయింపులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఈసారి కూడా అదే పంథా కొనసాగించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దేశ జనాభాలో మెజారిటీ వర్గమైన మధ్య తరగతి ప్రజలు, ముఖ్యంగా మహిళలను దృష్టిలో పెట్టుకుని కొత్త రాయితీలను ప్రకటించవచ్చని అంచనా వేస్తున్నారు.

**సావరిన్ గోల్డ్ బాండ్**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 202324 సావరిన్ గోల్డ్ బాండ్ సిరీస్లో చివరి విడతను ఫిబ్రవరిలో ప్రకటిస్తుంది. దీని సబ్స్క్రిప్షన్ 2024 ఫిబ్రవరి 12న ఓపెన్ అవుతుంది, అదే నెల 16న ముగుస్తుంది. దీనికి ముందు విడత 2023 డిసెంబర్లో జరిగింది. అప్పుడు, బంగారం ధరను గ్రాముకు రూ.6,199గా కేంద్ర బ్యాంక్ నిర్ణయించింది. ఫిబ్రవరి సిరీస్లో గ్రాము ధరను అతి త్వరలో ప్రకటిస్తారు.

**NPS డబ్బు విత్డ్రా నిబంధన**

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ, ఈ మధ్యే ఒక సర్క్యులర్ విడుదల చేసింది. NPS అకౌంట్ నుంచి కొంత డబ్బు విత్డ్రా చేసుకోవడానికి కొత్త రూల్ జారీ చేసింది. ఫిబ్రవరి 01 నుంచి కొత్త రూల్ అమల్లోకి వస్తుంది. దీని ప్రకారం... NSP అకౌంట్లో ఉన్న డబ్బులో యజమాన్యం వాటాను మినహాయించి, చందాదార్లు కట్టే వాటా నుంచి మాత్రమే విత్డ్రా చేసుకోవచ్చు. అది కూడా 25 శాతం ఉపసంహరణకు మాత్రమే అనుమతి ఉంటుంది.

**ఫాస్టాగ్ కేవైసీ**

కేవైసీ లేని అన్ని ఫాస్టాగ్లు ఫిబ్రవరి 01 నుంచి డీయాక్టివేట్ అవుతాయి. అంటే, జనవరి 31 లోగా యూజర్లు తమ ఫాస్టాగ్ కేవైసీని పూర్తి చేయాలి. ఫాస్టాగ్కు అనుసంధానమైన మీ బ్యాంక్ అకౌంట్లో డబ్బున్నా, కేవైసీకి ఈకేవైసీ చేయకపోతే అవి పని పని చేయవు.

**స్టేట్ బ్యాంక్ హోమ్ లోన్ ఆఫర్**

దేశంలో అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ SBI, క్రెడిట్ స్కోర్ ఆధారంగా గృహ రుణాలపై రాయితీ ఇస్తోంది. 650 bps కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్న వ్యక్తులకు తక్కువ వడ్డీ రేట్లకు హౌసింగ్ లోన్ మంజూరు చేస్తోంది. హోమ్ లోన్ మీద ప్రాసెసింగ్ ఫీజు, రాయితీలకు చివరి తేదీ 31 జనవరి 2024.

# గ్రామాల్లో యథేచ్ఛగా వాల్టాకు తూట్లు

- అక్రమాలను ప్రోత్సహిస్తున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం
- పంచాయతీ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

**జయభేరి, జనవరి 31 :**

సంపాదనే ధ్యేయంగా కొందరు అక్రమ మార్గంలో వెళుతూ డబ్బులు దండుకుంటున్నారు. సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో అక్రమార్జనే ధ్యేయంగా మూడు చింతల పల్లి మండలం ఉద్దమర్రి గ్రామ పంచాయితీ పాలకవర్గం కొత్త దారులను వెతుక్కుంటుంది. ఇందులో భాగంగా గ్రామంలోని అతివెల్లి చెరువులో గల తుమ్మ చెట్లపై పంచాయితీ సభ్యుల కన్ను పడింది. ఇక అనుకున్నదే తడవుగా ఒక ప్లాన్ ప్రకారం రాత్రికి రాత్రే ఆ చెట్లను నరికివేసి డబ్బులు దండుకున్నారు. అంతకుముందే గ్రామ పంచాయతీ సభ్యులు మరియు కార్యదర్శి కి ఫోన్ ద్వారా సమాచారం చేరవేశారు. అయితే దీనికి వార్డు సభ్యులు ఒప్పుకోకపోవడంతో రాత్రికి రాత్రే ఈ చెట్లను నరికివేసి ఓ వ్యాపారికి విక్రయించినట్లు సమాచారం. కాగా వీరి పన్నాగాన్ని పసిగట్టిన గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని చెట్లు నరికివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. దీనిపై వెంటనే అటు అటవీ అధికారులతో పాటు, ఇటు తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు చెట్లను నరికివేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అయితే గ్రామంలో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఇలా దొడ్డు దారుల్లో అక్రమాలకు పాల్పడటం ఏంటని గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన గ్రామ పంచాయతీ పాలకవర్గంపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.









## మురుగునీటి సమస్య పరిష్కారానికి 10 లక్షలు మంజూరు

- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**


vst కాలనీలోని సత్యా మెస్ వీధి లో భూగర్భ డ్రైనేజీ చాలా కాలం క్రితం వేసిన చిన్న పైపులైను పెరిగిన జనాభా వల్ల ఈ వీధిలో ఎప్పుడూ డ్రైనేజీ రోడ్లపై పొంగిపొర్లుతున్నది. ఈ సమస్య పరిష్కరించడానికి 10 లక్షల రూపాయల వ్యయంతో పాత పైప్ లైన్ స్థానంలో కొత్త ఒక అడుగు పైప్ లైన్ ఏర్పాటు పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్ మేనేజర్ సందీప్, నాచారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జీఎస్టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సర్పంచ్ లను సన్మానించిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**జయభేరి, జనవరి 31 :**

సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం అలియబాద్ క్రాస్ రోడ్ లోని సీఎంఆర్ కన్వెన్షన్ హాలులో కీసర మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి గ్రామాలు ఎంతో అభివృద్ధి సాధించాయని గుర్తుచేశారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర ఎంతో ఉందన్నారు. పదవిలో ఉన్న లేకున్నా కూడా అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు.





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ కమలానగర్ కు చెందిన విద్యార్థి తవిటి మోహిత్ కుమార్ సేయింట్ పీటర్స్ పాఠశాలలో 7వ తరగతి చదువుతూ.. బెంగుళూరు లో ఈనెల 27, 28వ తేదీలలో జరిగిన 6వ విఫా కప్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్2024 పోటీల్లో 2 విభాగాల్లో పోటీ చేసి బంగారు పతకం, వెండి పథకం సాధించిన సందర్భంగా తవిటి మోహిత్ కుమారు కు మేయర్ జక్క వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దిన కోచ్ లోకేష్, ప్రోత్సహించిన విద్యార్థి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

**జయభేరి, మేడిపల్లి**



## కండక్టర్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ మజ్దూర్ యూనియన్ నేతలు

**జయభేరి, జనవరి 31 :**

ఆర్టీసీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని హాకింపేట డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి గోపు శ్రీనివాస్ కోరారు. హయత్ నగర్ 1 డిపో కు చెందిన కండక్టర్ పై ఓ మహిళ అకారణంగా దాడి చేసి ఇష్టానుసారంగా మాట్లాడిందని, దీనిపై పోలీస్ కమిషనర్ స్పందించి సుమోటోగా కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని డిపోల ముందు నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



## కార్పొరేటర్ దొంతిరి కి మర్యాదపూర్వక శుభాకాంక్షలు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికై 4 వసంతాలు విజయవంతంగా పూర్తి అయి 5వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డిని విహారిక కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ మహిళలు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ విహారిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ ల మహిళలు అధ్యక్షురాలు మంజుల, రాజేశ్వరి, లక్ష్మి, అనురాధ, సంధ్య, శోభ, నిర్మల, రజిత, కరుణ, కల్యాణి, రజిని, సరస్వతి, రమాదేవి, చందన, మేఘన, గాయత్రీ,భారతి, వనజ, విజయలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## బస్ షెల్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**జయభేరి, జనవరి 31:**

గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు దశల వారిగా చేపడతామని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. శామిర్ పేట్ మండలం పొన్నాల గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను వారు ప్రారంభించారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎల్లుబాయి, జడ్పిటిసి అనిత, సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మైలార్ దేవ్ పల్లి లో దోపిడీ దొంగల బీభత్సం

- సెక్యూరిటీ గార్డ్ దారుణ హత్య

**జయభేరి, రంగారెడ్డి:**

ఆరంఘర్ చౌరస్తా లో ఓ పరిశ్రమలో దొంగతనం చెయ్యడానికి వచ్చిన దొంగలు సెక్యూరిటీ గార్డు పై దాడి చేసారు. విచక్షణారహితంగా కొట్టడంతో స్పాట్ లో నే వాచ్ మెన్ ఆసిఫ్ చనిపోయాడు. దొంగలు ఆరు సిసి కెమెరాలు, విలువైన ఐరన్ రాడ్స్ దొంగలించారు. ఉదయాన్నే సెక్యూరిటీ గార్డ్ హత్యకు గురి కావడం గమనించిన యజమాని పోలీసులకు సమాచారమిచ్చాడు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్ బృందం ఆధారాలు సేకరించింది. పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టారు.

## నగరాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను

**జయభేరి, మేడిపల్లి :**




పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని మొదటి డివిజన్ కమలానగర్ అధ్యక్షులు శ్యామల నరసింహ, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నగరాన్ని శాంతి, ప్రగతి, శ్రేయస్సు పథంలోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నగర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి వివిధ మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాలుగేళ్ల క్రితం నిర్దేశించిన లక్ష్యాలలో గణనీయమైన పురోగతి సాధించడం ద్వారా పౌరులకు మంచి భవిష్యత్తును నిర్మించడానికి ప్రయత్నాలు చేశామని ఇకముందు కూడా ఇదే ఒరవడి కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, నిర్మల, ప్రభు, చిరంజీవి రావు, ఆంజనేయులు, రమేష్, అమర్నాథ్, గోవర్ధన్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో వైజ్ఞానిక.. సాంస్కృతిక.. క్రీడా ప్రదర్శన

**జయభేరి, :**




హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ లో ఈనెల 27,29 తేదీల్లో విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలు ఘనంగ జరిగాయి. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న మేధా శక్తిని వెలికి తీసి ఉపయోగించినప్పుడే దేశం, వారి భౌవిశ్యత్, తో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని శ్రీ చైతన్య పాఠశాలల దిల్సుఖ్నగర్ మరియు నారాయణగూడ జోన్ల ఏజీఎం సతీష్ అన్నారు. హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ లో ఈనెల 27,29 తేదీల్లో విద్యార్థులకు నిర్వహించారు. వివిధ రకాల పోటీల సందర్భంగా వారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థులు పాల్గొన్నా ఈ పోటీలు అధ్యంతం ఆసక్తిగా సాగాయి, హైదరాబాద్ అన్ని జోన్ల నుండి వచ్చిన సుమారు 550 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రదర్శన నిర్వహించారు. ఉపన్యాసం పాటలు నృత్యం క్విజ్ ఏకపాత్రాభినయం వంటివే కాకుండా వైజ్ఞానిక సాంస్కృతిక క్రీడా రంగాలలో విద్యార్థులు చూపిన ప్రతిభతో పాటు పాత్రలకు తగిన విధంగా చిన్నారులు వేసిన వేషధారణ అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. రోజువారి తరగతుల బోధనతో సరిపెట్టకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్య ప్రదర్శన ద్వారా వారిని మరింత ఉన్నతమైన స్థానంలో నిలబెట్టినందుకుగాను శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిరంతరం విద్యార్థులను సంసిద్ధులుగా చేస్తున్నాయన్నారు. కార్యక్రమాల అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులకు చేయడానికి తమ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటాయని, అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు ముందుకు రావాలని ఏజీఎం సతీష్ పిలుపునిచ్చారు. అందుకు తోడ్పాటు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, అన్నపూర్ణ, సరిత, ప్రీతి గారాలతో పాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ తమ విద్యార్థులతో పాటు హాజరయ్యారు. రెండు రోజులగా కొనసాగిన ఈ కార్యక్రమంలో కాల్స్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, డీన్ మోహన్, ఏవో శేఖర్, ఇంచార్జ్ ఉమాకాంత్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు అభినందన సభ

**జయభేరి, జనవరి 31 :**




మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా శామిర్ పేట్ మండలం అలియబాద్ క్రాస్ రోడ్ లోని సీఎంఆర్ కన్వెన్షన్ హాలులో కీసర మండలం దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీ లకు చెందిన నేతలు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డిలు హాజరయ్యారు. అనంతరం వారిని నేతలు ఘనంగా సన్మానించారు.

నియోజవర్గానికి మల్లారెడ్డి మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా నేతలు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇప్పటివరకు నియోజవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఇదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు డాక్టర్ భద్రారెడ్డి, మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ ప్రణిత శ్రీకాంత్ గౌడ్, చంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీ లు కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, కీసర మండలం సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, తిరుపతి రెడ్డి, కీసర మండలం దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రభాత జయభేరి
jayabheridaily.com

# బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వమున్న ప్రతీ కార్యకర్తకు ప్రమాద బీమా

**జయభేరి, చింతపల్లి :**



చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కూన్ రెడ్డి జంగయ్య రూ.100 చెల్లించి బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో జంగయ్య మృతి చెందారు. ఈ నేపథ్యం లో జంగయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆదుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆయన నామినీ భాగ్యమ్మకి దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాద బీమా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ కవచంగా పనిచేస్తోందని అన్నారు. ఉద్యమ కాలం నుంచి జెండా పట్టి సైనికుల్లా పనిచేస్తున్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తూ మృతిచెందిన ప్రతీ కార్యకర్తకు రూ.2 లక్షల ప్రమాద బీమా అందజేస్తున్నామని అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని క్లిష్ట సమయాల్లోనూ కార్యకర్తలను ఆదుకునే స్థాయికి బీఆర్ఎస్ పార్టీ ఎదిగిందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కార్యకర్తలకు ఆపన్న హస్తం అందిస్తున్నారని చెప్పారు. పార్టీ కార్యకర్తలను ఆదుకునేందుకు కేటీఆర్ రూ.100 కోట్లకు పైగా ప్రీమియం మొత్తాన్ని బీమా కంపెనీలకు చెల్లించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,నీల రవి కుమార్, బొడ్డుపల్లి కృష్ణ,శిమర్ల శ్రీను తదితరులు ఉన్నారు.



## సర్పంచ్ మాలోత్ సుజాత నౌ సి లాల్ నాయక్ ఘనంగా వీడ్కోలు

**జయభేరి, కామారెడ్డి, జనవరి 31:**

బంజే పల్లి గ్రామంలో మాచారెడ్డి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఏకైక సర్పంచ్ మాలోత్ సుజాత నౌ సి లాల్ నాయక్ పాలకవర్గం ఘనంగా వీడ్కోలు. మీ సేవలు గ్రామానికి అవసరం అన్నారు మీలాంటి సర్పంచ్ మా ఊరికి అవసరం అన్నారు. ఏ మాట ఇచ్చిన మాటను నిలబెట్టి నాయకుడు మీరన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ ప్రియాంక సంతోష్, ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్, టెంపుల్ డైరెక్టర్ అమర్ సింగ్, వార్డ్ మెంబర్ బాబు మోహన్, షీలా నాజం నాయక్, వాణి కిషన్, పోరాలి రాములు నాయక్, విటల్, బాలు నాయక్, బొజ్య బాన్సి, మాన్సింగ్, కవిత, రవి, రమేష్, శంకర్ నాయక్, లింగంనాయక్, సంజీవ్ నాయక్, అసిస్టెంట్ మోహన్, కాలు నాయక్, మంగ్య, భూమి దాత చంద్రబాబు నాయక్, సుధర్, శీను, నరేందర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో కొనసాగిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి ధన్యవాదాలు

- జిల్లా పరిష ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**జయభేరి, కామారెడ్డి, జనవరి 31:**

గత ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధిలో అలుపెరుగని అభివృద్ధి పనులు చేసి, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఒకరు, భవిష్యత్తులో మరిన్ని ప్రజా ప్రతినిధులుగా మరిన్ని పదవులు చేపట్టి ప్రజాసేవలో కొనసాగుతారని ఆశిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని భావిస్తున్నాను. మీకు మీ కుటుంబాలకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో, ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆశిస్తున్నాను.

## ఇటీవల అనారోగ్యంతో మరణించిన సాయిలు తల్లి

- మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, యాచారం సర్పంచ్ లత రమేష్ పరామర్శ



**జయభేరి, కామారెడ్డి, జనవరి 31 :**

సదాశివ నగర్ మండల్ లింగంపల్లి గ్రామసర్పంచ్ గుండెల్ని సాయిలు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, యాచారం సర్పంచ్ లత రమేష్, లింగంపల్లి బి ఆర్ ఎస్ అధ్యక్షులు సుధాకర్, సదాశివ నగర్ ఉప సర్పంచ్ వంకాయల రవి, జంగం లింగం తో కలిసి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు సర్పంచికి ధైర్యంగా ఉండాలని ఈ రోజుల్లో ఇటువంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. తండ్రి ఆరోగ్యని జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యానికి సంబంధించి సమస్య వస్తే తమ దృష్టికి తేవాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి రబ్బీ పోటీలకు శాంతినికేతన్ విద్యార్థుల ఎంపిక





**జయభేరి, కామారెడ్డి, జనవరి 31 :**

యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరగబోయ రబ్బి పోటీలకు కామారెడ్డి జిల్లా చిన్నమల్ల రెడ్డి గ్రామా పరిధిలోని శాంతినికేతన్ విద్యాలయ స్కూల్ నుండి నలుగురు విద్యార్థులు రిషిక, దివ్య , అభిలాష్, రిషిత్ గౌడ్ లు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ మరియన్ గారు, ఉపాధ్యాయులు శ్రీధర్ పటేల్, స్వామి, వ్యాయమ ఉపాధ్యాయులు రాజు, శివాజీ, లు అభినందించారు

## ఐదేళ్లలో గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీర్చిదిద్దాం

- సర్పంచి గీతా భాగ్య రెడ్డి
- అభివృద్ధికి సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు
- సర్పంచ్,వార్డు సభ్యులను సత్కరించిన ఎంపీపీ రజిత రాజమల్లా రెడ్డి.



**జయభేరి, మేడ్చల్:**

గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి అన్ని విధాలుగా మాజీ మంత్రి,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి కృషి చేశారని డబిల్ పూర్ గ్రామ సర్పంచి వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పాలన పదవి కాలం ముగిసినందున మండల ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి గ్రామ సర్పంచి గీతా భాగ్యరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచి గీతా భాగ్యరెడ్డి గ్రామ వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేసి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకొని అన్ని విధాల సహకరించినందుకు సర్పంచి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచి గీతా భాగ్యరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో గ్రామంలో సుమారు 8కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.డబిల్ పూర్ గ్రామానికి పలుమార్లు పల్లె ప్రగతి అవార్డులు దక్కడమే కాకుండా బయోడైవర్సిటీ అవార్డు కూడా దక్కడం గర్వించదగిన విషయమని ఈ సందర్భంగా చెప్పారు.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిల సహకారంతోనే గ్రామంలో ఇంతటి అభివృద్ధి సాధ్యపడిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి,సర్పంచి గీతా భాగ్యరెడ్డి,ఉపసర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ హేమలత, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, అశోక్, గౌస్, భాగ్యరెడ్డి, శ్రీనివాస్, శ్రీరామ్ రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం ముదిగొండ ఉమ్మడి గ్రామపంచాయతీల లో సూర్యతండా, వద్యతండా, కమలాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు సర్పంచులు, మండల నాయకులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంఖుస్థాపన చేశారు. ఆయా గ్రామాలలో సీసీ రోడ్డు పనులకు, నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాన్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, నేనావత్ లోచన్ సింగ్, వద్య వెంకటేష్ నాయక్, మాజీ ఎంపిటిసి వద్య బిక్కునాయక్, నేనావత్ నారాయణ నాయక్, భాను చందర్, సిమర్ల మధు యాదవ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పద్ధతి లో ప్రత్తి సాగు విధానం పై శిక్షణ కార్యక్రమం

**జయభేరి, డిండి :**



డిండి మండలం లోని ఎర్రగుంటపల్లి గ్రామము లో అధిక సాంద్రత పద్ధతి లో ప్రత్తి సాగు విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ Dr శ్రీనివాస రావు మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి లో ప్రత్తి సాగు విధానం, పెరుగుదల హార్మోన్ ల పిచికారీ, పెట్టుబడి నికర ఆదాయల గురించి వివరించారు. శాస్త్రవేత్త చంద్ర శేఖర్ ఎరువుల వినియోగం, ప్రత్తి కర్రను నెలలో కలియ దున్నడం వల్ల కలిగే ఉపయోగల గురించి, మండల వ్యవసాయంధికారి నాగేశ్వర రావు ప్రతి పంట తర్వాత అపారల సాగు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.

నూజివీడు, రాశి, క్రిస్టల్ కంపెనీలా ప్రతినిధులు అధిక సాంద్రత విధానం లో ప్రత్తి సాగు కు అనువైన రకాలు వాటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాణి, రైతులు మురళి, విష్ణు వర్ధన్ రెడ్డి, పెద్దయ్య ఇతర గ్రామ రైతులు, యంగ్ ప్రొఫెషనల్స్ చక్రవర్తి, వీరభద్రుడు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన MRPS కార్యదర్శి నల్ల శ్రీకాంత్



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండలం నసర్లపల్లి సర్పంచ్ సుమతి రెడ్డి 5 సంవత్సరాలుగా నసర్లపల్లి గ్రామానికి ఎన్నో సేవలు చేసిందని గ్రామంలో ఎన్నో విధాలుగా దర్శనీ కథ మిమ్మల్ని గొప్ప యజమాని చేశాయి. చిత్తశుద్ధి, గౌరవం, కరుణ మిమ్మల్ని గొప్ప వ్యక్తిగా తేజ కర్ణమైన మాతృమూర్తిగా ప్రజలు గుర్తించారు. గ్రామ ప్రజల మనసులను ప్రకాశవంతమైన కొత్త అధ్యాయం మీరు నేటితో సర్పంచుల పదవీకాలం ముగించడంతో సర్పంచ్ పదవీ విరమణ అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో MRPS కార్యదర్శి నల్ల శ్రీకాంత్, నల్ల వెంకటరమణ, రాసిక శివకృష్ణ, వార్డ్ మెంబర్ మధు, ఎలిమినేటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**





దేవరకొండ మండలం తాటికొల్, కొమ్మేపల్లి, వైదొనివంపు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు బుధవారం దేవరకొండ మండల పరిధిలోని సర్పంచులు, మండల నాయకులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంఖుస్థాపన చేశారు. తాటికొల్ గ్రామ సర్పంచ్ జులురు ధనలక్ష్మి తన స్వంత ఖర్చులతో గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు విలువైన ఆట వస్తువులను ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాలకు ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పిస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాన్ యాదవ్ అశోక్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తన స్వంత ఖర్చులతో స్కూల్ విద్యార్థులకు ఆటవస్తుల పంపిణీ



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం తాటికొల్ గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మిబాలనారాయణ గౌడ్ తన స్వంత ఖర్చులతో గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు విలువైన ఆట వస్తువులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన సందర్భంగా తాటికోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆటవస్తువులు పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో ఇతర సదుపాయాలను కల్పనకు కృషి చేస్తా అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాన్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, అశోక్ గౌడ్, అంజయ్య, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోకేష్..దే అంతా...

## ల్యాప్ టాప్ బాయ్ నుంచి బయిట పడేదేలా..?

**జయభేరి, విజయవాడ, గుంటూరు, జనవరి 31:** రాజకీయాల్లో దూకుడుతోపాటు అనుభవానికి కూడా పెద్దపీట వేస్తేనే రాణించగలుగుతారు. సీనియర్లు పాత చింతకాయ పచ్చడి లాంటి వారని పక్కనపెడుతూ పూర్తిగా యువతకే ప్రాధాన్యత ఇస్తే కొత్త చింతకాయ పచ్చడితో ఆరోగ్య సమస్యలు రావడం ఖాయం. ఈ పచ్చడి ఉదాహరణ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి సరిగ్గా సరిపోతుంది. తనది నలభై ఏండ్ల రాజకీయ అనుభవమని నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ చెబుతుంటారు. అయితే టీడీపీలో మాత్రం ప్రస్తుతం అనుభవం కన్నా యువనేత నారా లోకేశ్ పెత్తనమే సాగుతోంది. త్వరలో ఆంధ్రప్రదేశ్లో జరిగే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగుదేశం ఆవిర్భావం నుండి పార్టీలోనే ఉంటూ కష్టకాలంలోనూ చేదోడుగా ఉన్న సీనియర్లను కొత్త రక్తం పేరుతో యువనేత లోకేశ్ పక్కన పెడుతున్నారు. పార్టీ అభ్యర్థుల బయోడేటా కంటే వారి ఆర్థిక బ్యాలెన్స్ షీట్లకే లోకేశ్ అధిక ప్రాధాన్యతిస్తున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని విస్మరిస్తూ డబ్బు సంచులతో వచ్చే ప్యారాచూట్లనే బరిలోకి దింపుతున్నారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు టికెట్ల కేటాయింపులో విద్యావంతులకు, సామాజికవేత్తలకు, బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యతిస్తే అదే పార్టీలో ఇప్పుడు దానికి భిన్నంగా ప్రస్తుతం ఆయన మనుమడు నారా లోకేశ్ మాత్రం డబ్బుకే ప్రాధాన్యత ఇస్తున్నారని పార్టీ సీనియర్లే చెబుతున్నారు. పార్టీకి నాయకులు చేసిన సేవ, ప్రజసేవ కంటే ఎన్నికల్లో వారెంత ఖర్చు పెట్టగలరు..? పార్టీకి వారు ఎన్ని నిధులు ఇవ్వగలరు..? అనే ఆర్థికాంశాలకే లోకేశ్ కోటరీ పెద్దపీట వేస్తోంది. తెలుగుదేశం వ్యవహారాలన్నీ ఇప్పుడు లోకేశ్ చుట్టే తిరుగుతున్న దశలో యువనేత అరంగేట్రమే ఆసక్తికరం. 2014 ఎన్నికల ముందు తెరవెనుక ఉన్న నారా లోకేశ్ టీడీపీ అధికార పగ్గాలు చేపట్టాక తెర ముందుకు వచ్చారు. లోకేశ్ సొంత సామాజిక వర్గం వారితో కూడిన భజనపరులను తన చుట్టూ చేర్చుకొని ఒక కోటరీ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఆయన 2017లో ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రి పదవి చేపట్టాక ప్రభుత్వంలో, పార్టీలో కోటరీ జోక్యం పెరిగిపోయింది. ఆ కోటరీ వ్యవహారంతో పార్టీ అభివృద్ధి కంటే పతనావస్థకి దిగజారుతోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను విస్మరించి లోకేశ్ అండ్ కో తమ అభిప్రాయాలే ప్రతిధ్వనించేలా 'ఎకోఛేంబర్'కే పరిమితమై నిర్ణయాలను తీసుకుంటోంది. రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలియని వారు ల్యాప్టాప్లు పెట్టుకొని వ్యూహకర్తలు అనే పేరుతో సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న నేతలకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు కూడా తెలియని వారు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ఏ మండలం ఏ నియోజకవర్గం పరిధిలోకి వస్తుందో, ఏ నియోజకవర్గం ఏ జిల్లాలోకి వస్తుందో కూడా తెలియని వ్యూహకర్తల కబంధ హస్తాల్లో పార్టీ చిక్కుకుంది. కనీసం విద్యార్థి సంఘం నాయకులుగా కూడా పనిచేయని వారు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ పదవుల మధ్య తేడాలు కూడా తెలియని వారు, పూర్తిగా రాజకీయ అనుభవరాహిత్యం వారితో ఉన్న ఈ కోటరీ సలహాలు తీసుకోవాల్సిన దుస్థితి పార్టీ సీనియర్లకు ఏర్పడింది. నారా లోకేశ్పై ఈ 'ల్యాప్టాప్ బాయ్స్' కోటరీ ప్రభావం ఎంతుందో చెప్పడానికి యువనేత చేసిన యువగళం పాదయాత్రే నిదర్శనం.



లోకేశ్ పాదయాత్రతో ప్రజల మనస్సులను గెల్చుకోవడం కంటే దీన్ని ఒక ఈవెంట్ మేనేజ్మెంట్లా నిర్వహించడానికే ఈ కోటరీ అధిక ప్రాధాన్యత ఇచ్చింది. పాదయాత్రలో ప్రజలను నేరుగా కలుసుకొని వారి కష్టాలను తెలుసుకునే అవకాశాలుంటే, అందుకు భిన్నంగా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి యువగళాన్ని ఒక సినిమా కార్యక్రమంలా నిర్వహించారు. సెల్ఫీలు, డ్రోన్లకు ఇచ్చిన ప్రాధాన్యత పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఇవ్వలేదు. ఈ కోటరీ ఆర్భాటంతో యువగళం ఆయా నియోజకవర్గాల్లో ప్రవేశిస్తున్న సమయంలో నిజమైన పార్టీ కార్యకర్తలకు, నేతలకు గుర్తింపు లభించలేదు. పాదయాత్ర సందర్భంగా భారీగా ఖర్చు పెట్టిన వారికే లోకేశ్ కోటరీ ప్రాధాన్యత ఇవ్వడంతో తెలుగుదేశం టికెట్ల కోసం వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు క్యూ కట్టారు. తెలుగునాట గతంలో నిర్వహించిన రాజకీయ నేతల పాదయాత్రలకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది. వైఎస్.రాజశేఖర రెడ్డి 'ప్రజా ప్రస్థానం', నారా చంద్రబాబు నాయుడు 'వస్తున్నా మీ కోసం', వైఎస్.జగన్మోహన్రెడ్డి 'ప్రజా సంకల్ప' పాదయాత్రలతో వారు అధికారం చేపట్టడమే కాకుండా, దీన్ని వారు రాజకీయ భవిష్యత్తుకు మార్గదర్శకంగా మల్చుకున్నారు.

విజయవంతమైన ఈ పాదయాత్రలను స్ఫూర్తిగా తీసుకున్న లోకేశ్ తన రాజకీయ భవిష్యత్తు కోసం 400 రోజులు నడిచి 4 వేల కి.మీ.లు పూర్తిచేయాలని 'యువగళం' పాదయాత్రను 2023 జనవరి 27న కుప్పంలో ప్రాంభించారు. అయితే ఆయన పెట్టుకున్న లక్ష్యానికి భిన్నంగా 227 రోజులలో 3132 కి.మీలు నడిచి ఇచ్ఛాపురంలో ముగించాల్సిన పాదయాత్రను భోగాపురంలో భారీ సభ నిర్వహించి మమ అనిపించారు. పార్టీకి మొదటి నుండి పట్టున్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అడుగుపెట్టకుండానే యువగళం పూర్తి కావడంతో అక్కడి పార్టీ కార్యకర్తలు, నాయకులు నిరుత్సాహపడ్డారు.

**సువర్ణావకాశం చేజారిందా?**

యువగళం పాదయాత్రతో వచ్చిన రాజకీయ ఎదుగుదల సువర్ణావకాశాన్ని యువనేత లోకేశ్ చేజార్చుకున్నారు. పాదయాత్రతో లోకేశ్ రాజకీయ పరిపక్వత సాధిస్తున్నారని తొలుత వచ్చిన అంచనాలు చంద్రబాబు అరెస్టుతో పటాపంచలయ్యాయి. తండ్రి అరెస్టుతో స్థైర్యాన్ని కోల్పోయిన లోకేశ్ చంద్రబాబు జైలుపాలు కావడాన్ని పార్టీ తరఫున ఎండగట్టాలనే విషయాన్ని విస్మరించి దాన్ని పార్టీ సమస్యగా కాకుండా, ఒక కుటుంబ సమస్యగానే భావించారు. రాష్ట్రంలో ఉండి చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలకు, నేతలకు మార్గదర్శకంగా ఉంటూ నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సిన లోకేశ్ తండ్రి విడుదల కోసం న్యాయ సలహా పేరుతో రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలకు మంగళం పాడి ఢిల్లీ లోనే రోజుల తరబడి కూర్చున్నారు. లోకేశ్ ఢిల్లీ లో ఉన్నంత కాలం చంద్రబాబుకు బెయిల్ రాలేదు, తనను కూడా అరెస్టు చేస్తారనే భయంతో ఆయన రాష్ట్రంలో లేరనే వ్యాఖ్యలు పార్టీలోనే వినిపించాయి.

చంద్రబాబు అరెస్టుకు ముందు లోకేశ్ నిర్వహించిన మొదటి విడత పాదయాత్రకు, అరెస్టు అనంతరం నిర్వహించిన రెండో విడత పాదయాత్ర మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపించింది. మొదటి విడతలో పార్టీ బలం పెరగడానికి పాదయాత్ర చేస్తున్నట్టు కనిపించగా, రెండో విడతలో మొక్కుబడిగా చేపట్టి హడావుడిగా ముగించారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థుల కోసం దృష్టి పెట్టిన ఆయన రెండో విడత అనంతరం అభ్యర్థుల ఎంపికలో ఆర్థిక బ్యాలన్స్ షీట్లకే ప్రాధాన్యతిస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కంటే వ్యాపారవేత్తలను, ఎన్ఆర్ఐలను కలుసుకోవాడానికే లోకేశ్ ప్రాముఖ్యతిస్తున్నారు. అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బాగోగులను పట్టించుకోవాల్సిన ఆయన మంగళగిరికే పరిమితమయ్యారు. రాజకీయాల్లో ప్రవేశించక ముందు సొంత వ్యాపారాలను నిర్వహించిన లోకేశ్కు బిజినెస్ వాసన పోలేదు. యువకుడైన లోకేశ్ కార్పొరేట్ స్టైల్లో వారంలో ఐదు రోజులే పనిచేస్తుండగా, చంద్రబాబు 72 ఏళ్ల వయస్సులో కూడా అహర్నిశలు కష్టపడుతున్నారు. లోకేశ్ రాజకీయాలను, ఎన్నికలను ఒక మనీ గేమ్గానే చూస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చాక లోకేశ్ కోటరీకి ప్రాధాన్యత అధికమైంది. కోటరీ సలహాలు, సూచనలతో క్షేత్రస్థాయిలోని వాస్తవాలను విస్మరించిన తెలుగుదేశం 2019లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వాస్తవాలకు భిన్నంగా సోషల్ మీడియా, ట్వీట్లకే పరిమితమవుతూ, అనుకూల మీడియాలోని వార్తలను చూస్తూ అంతా అనుకూలంగానే ఉందని భ్రమల్లో తేలుతున్న లోకేశ్ కోటరీకి చంద్రబాబు అరెస్టుతో దిమ్మతిరిగింది.

ఆ ఘటనతో ఏమి చేయాలో తెలియక కొట్టుమిట్టాడుతున్న తెలుగుదేశానికి జనసేనాని పవన్ కల్యాణ్ పొత్తు ప్రకటన భారీ ఉపశమనాన్ని ఇచ్చింది. 2014లో పవన్ మద్దతుతో అధికారానికి వచ్చిన తర్వాత ప్రధానంగా లోకేశ్ బృందం వ్యవహారశైలితో జనసేనను దూరం చేసుకున్న టీడీపీ 2019లో తగిన మ్యూలం చెల్లించుకుంది. లోకేశ్ ప్రజల ఆకాంక్షలను, నాడిని తెలుసుకోకుండా కోటరీ మాటలనే నమ్ముకుంటే మరోసారి 2019 ఫలితాలు పునరావృతం కావడం ఖాయం. క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజల మధ్య ఉండే పార్టీ నేతలు, కార్యకర్తల నుండి ప్రజలు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకుంటే పార్టీకి ఈ కోటరీ వ్యూహకర్తల అవసరమే ఉండదు. వాస్తవికత ప్రతిబింబించని సర్వేలు చేస్తూ, కోటరీ సూచనలను అనుసరిస్తే పార్టీకి ఎన్నికల్లో మరోసారి భంగపాటు తప్పదు. జగన్ జనంతో కలవరని విమర్శించే లోకేశ్ తాను కూడా 'ఎకోఛాంబర్' నుంచే నిర్ణయాలు తీసుకుంటున్నాను అనే ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రభుత్వ వ్యతిరేకతతో ఆంధ్రప్రదేశ్లో అందలం ఖాయమనే అతి విశ్వాసంతో లోకేశ్ కోటరీ బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ల ఆధారంగా టికెట్ల కేటాయింపు మొదలుపెట్టారు. ఈ మితిమీరిన విశ్వాసం మొదటికే మోసం కావచ్చనే ప్రాథమిక సూత్రాన్ని లోకేశ్ అండ్ కో విస్మరిస్తోంది. బాబు భవిష్యత్తు గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్న టీడీపీకి అధికారం గ్యారెంటీ కావాలంటే పార్టీ వ్యవహారాలకు లోకేశ్ కోటరీని దూరంగా పెట్టాల్సిన అవసరాన్ని గుర్తించాలి. 2024లో సానుకూల ఫలితాలు రాకుంటే లోకేశ్తో పాటు ఆయన కోటరీ తిరిగి తమ సొంత వ్యాపారాలు చేసుకుంటారు. మొదటి నుండి పార్టీనే నమ్ముకున్న పార్టీ నేతలు, కార్యకర్తల పరిస్థితి ఏమిటి..? 2019 అనుభవాల నుండి గుణపాఠాలు నేర్చుకోకుండా ఈ ల్యాప్టాప్ కోటరీని, అనుకూల మీడియా వార్తలనే నమ్ముకుంటే తెలుగుదేశం మరోసారి పుట్టమునగడం ఖాయం..



## జిఎం కు సమ్మె నోటీస్ అందజేసిన జేఏసీ

- ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు పాల్గొనాలి

**జయభేరి, ఇల్లందు :**

కనీస వేతనం 26, వేలు చెల్లించాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని, రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు ఎండి నజీర్ షేక్ యాకుబ్ షావలి ఎస్ ఏ నబి వెంకటనారాయణ కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం సింగరేణి జిఎం జాన్ ఆనంద్ కు సమ్మె నోటి అందజేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే పోరాటంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా కథలాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని విచ్ఛిన్నం చేసి ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తిప్పి కొట్టాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు పురాకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. లేదా హైపవర్ కమిటీ వేతనాలు, జీవో నెంబర్ 22 ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాపిత ఒక్కరోజు సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆలేటి కిరణ్, మూడు సంజు, సయ్యద్ హామీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం



**జయభేరి, ఇల్లందు :**

ఇల్లందు ఏరియాలోని జేకే ఉపరితల గని నందు ఈ.పి ఆపరేటర్ గా పని చేస్తూ బుదవారం ఉద్యోగ విరమణ పొందుతున్న రామచంద్రరావు ను జే కే ఉపరితల గని ఉద్యోగులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా గని మేనేజర్ పులి పూర్ణచందర్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో వారు వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, యూనియన్ ప్రతినిధులు సంజీవ చారి, సేవ్య, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసిపిఓకు సమ్మె నోటీస్

ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు పాల్గొనాలి




**జయభేరి, టేకులపల్లి :**

కనీస వేతనం 26,000/చెల్లించాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని, రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, గుగులోత్ రాంచందర్, డి ప్రసాద్ కుంజ రమేష్, నెల్లూరీ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం కోయగూడెం సింగరేణి ప్రాజెక్టు కార్యాలయంలో పిఓ ప్రహ్లాదుకు ఎల్ఎస్ఎన్ఓబి యాజమాన్యం రాజమోహన్ రెడ్డి కు సమ్మె నోటిసు అందజేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే పోరాటంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా కథలాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని విచ్ఛిన్నం చేసి ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తిప్పి కొట్టాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు పురాకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. లేదా హైపవర్ కమిటీ వేతనాలు, జీవో నెంబర్ 22 ప్రకారం కనీస వేతనాలను అమలు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాపిత ఒక్కరోజు సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు పాయం వెంకన్న, కోటిలింగం, రామ్ కుమార్, సైదులు, శేఖర్, వేణు, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం పూట మాకు అనుమతి ఇవ్వండి

**జయభేరి, హైదరాబాద్ :**

శ్రీ రేణుక ఎల్లమ్మ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఈశ్వర్ బజార్ నుండి సైదాబాద్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఉదయం పూట ట్రాక్టర్లు రోడ్లపై తిరగవద్దని, రాత్రి వేళలో మాత్రమే పనులు చేసుకోవాలని సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ పరిధిలో ఆదేశాలు ఇవ్వడం తమకు ఇబ్బందికరంగా మారిందని ట్రాక్టర్ డ్రైవర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో కాలనీలలో ట్రాక్టర్లు తిరగడం వల్ల ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. ఉదయం వేళలో డాక్టర్లు నడిపించుకోవడానికి అనుమతి ఇవ్వాలని సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ సిపిలను కోరారు. ఈఎంఐలు, కుటుంబాన్ని పోషించుకోలేని స్థాయికి వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీజ్ చేసిన ట్రాక్టర్స్ ను విడుదల చేయాలని కోరారు.



## సింగిల్ పైసా కూడా తీసుకోని సానియా

**జయభేరి, హైదరాబాద్, జనవరి 31**

భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్ విడాకుల గురించి గత ఏడాదిన్నరగా వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ ఇద్దరూ విడిపోయారు. షోయబ్ మాలిక్ మళ్లీ పెళ్లి కూడా చేసుకున్నాడు. షోయబ్ పాకిస్థాన్ నటి సనా జావేద్ను వివాహం చేసుకున్నాడు. షోయబ్ స్వయంగా ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్లో ఫోటోలు పోస్ట్ చేసి రెండో పెళ్లి గురించి సమాచారం ఇచ్చాడు. షోయబ్ రెండో పెళ్లికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. సానియా మీర్జా షోయబ్ మాలిక్ను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమె చాలా విమర్శలను ఎదుర్కొంది. ఇద్దరూ 2010లో పెళ్లి చేసుకున్నారు. ఈ నిర్ణయంపై కొందరు సానియాను ట్రోల్ చేశారు. కానీ అవేమీ లెక్క చేయకుండా షోయబ్ను సానియా పెళ్లి చేసుకుంది. పెళ్లయ్యాక మొదట కొన్ని సంవత్సరాలు సంతోషంగానే గడిపారు. ఆతర్వాత వీరి మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. పెళ్లయిన 10, 12 ఏళ్ల తర్వాత ఇద్దరూ విడిపోయారు. ఇదిలా ఉంటే సానియా మీర్జా షోయబ్ మాలిక్తో విడాకుల తీసుకున్న తర్వాత భరణంగా ఎంత తీసుకుంది అన్నదానిపై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతుంది. భార్యాభర్తలు విడాకులు తీసుకున్న తర్వాత భార్య మాజీ భర్త దగ్గర నుంచి ఎంతోకొంత భరణంగా తీసుకోవడం సహజంగా జరుగుతూనే ఉంటుంది. అయితే సానియా షోయబ్ దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదట. షోయబ్ నుంచి ఒక్క రూపాయి కూడా తనకు అక్కర్లేదని తేల్చి చెప్పిందట సానియా. ఒక్క పైసా కూడా ఆశించకుండా విడాకుల పై సైన్ చేసిందట. ఈ వార్తపై నెటిజన్స్ సానియాను మెచ్చుకుంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# ఎంపీకి కాంగ్రెస్ మార్క్ షాక్

**జయభేరి, హైదరాబాద్, జనవరి 31:** బీఆర్ఎస్ ఎంపీ పార్థసారధి రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. హెటెరో సంస్థల అధిపతిగా ఉన్న ఆయనకు ఆస్పత్రి నిర్మాణానికి అంటూ పదిహేను ఎకరాల అత్యంత ఖరీదైన భూమిని 30 ఏళ్ల లీజుకు గత ప్రభుత్వం కేటాయించింది. ఈ లీజు ఒప్పందాన్ని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైటెక్సిటీకి కూతవేటు దూరంలో ఉన్న 15 ఎకరాల భూమిని గత సర్కారు తమ ఎంపీకి కారు చౌకగా కట్టబెట్టింది. రూ.4 వేల కోట్ల విలువైన భూమిని.. ఏడాదికి ఎకరానికి రూ.2 లక్షల చొప్పున.. మొత్తం రూ.30 లక్షలు చెల్లించేలా లీజుకు ఇచ్చింది. అంతేకాదు.. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి ట్రస్టీగా ఉన్న సాయిసింధు ఫౌండేషన్కు ఎన్నికలకు ముందు గోప్యంగా జారీ చేసిన జీవో ద్వారా ఈ భూమిని ధారాదత్తం చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఇది రెండో సారి ఈ భూమి కేటాయించడం . అంతకు ముందు ఓ సారి కేటాయిస్తే హైకోర్టు రద్దు చేసింది. తెలంగాణ ప్రభుత్వం 2018లో 15 ఎకరాలు కేటాయించింది. క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం కోసం ఖానామెట్ లో భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అయితే, సాయి సింధు ఫౌండేషన్ కి భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోని సవాల్ చేస్తూ రైట్ టు సొసైటీ సభ్యులు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. అయితే, ప్రభుత్వం నిర్ణయంపై కొంతమంది హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు జీవోను కొట్టివేసింది. భూకేటాయింపుల్లో ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా ఉండేలా పున:పరిశీలన చేయాలంటూ



ప్రభుత్వానికి సూచించింది. ప్రభుత్వం 60ఏళ్లకు భూమిని లీజుకి ఇచ్చింది. ప్రభుత్వ జీవో ప్రకారం 60ఏళ్లకు అద్దె విలువ కోటి 47లక్షల రూపాయలుగా నిర్ణయించింది. అయితే, అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఇంత తక్కువకు అద్దెకు ఇవ్వడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ లెక్కన రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ.5వేల 344 కోట్ల గండి పడుతుందని తెలిపింది.

ఇంత ఖరీదైన భూమిని ఏకపక్షంగా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు సీరియస్ అయ్యింది. హైకోర్టు రద్దు చేయడంతో.. ఎన్నికలకు ముందు మరోసారి సీక్రెట్ గా భూమిని కేటాయించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోర్టు తీర్పును ఏమాత్రం పట్టించుకోలేదు. పార్థసారథిరెడ్డి ట్రస్టుకు లీజును కట్టబెట్టేందుకే మొగ్గుచూపింది. మరోమారు లీజు నిబంధనలను సవరించింది. 2023 సెప్టెంబరు 25న జీవో140 ద్వారా సాయిసింధు ఫౌండేషన్కు విలువైన భూమిని కట్టబెడుతూ ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి ఏడాదికి రూ.50 కోట్ల మేర లీజు చెల్లించాలని, ప్రతి ఐదేళ్లకోసారి లీజుమొత్తాన్ని 10% మేర పెంచాలని సర్కారు జారీ చేసిన నిబంధనలు చెబుతున్నా.. 'విచక్షణ అధికారం' పేరుతో బీఆర్ఎస్ సర్కారు ఏడాదికి ఎకరాకు రూ.2 లక్షల చొప్పున.. 15.4 ఎకరాలకు రూ.30 లక్షలు చెల్లించేలా లీజుకు ఇస్తున్నట్లు జీవో140లో స్పష్టం చేసింది. ఇప్పుడీ భూమి కేటాయింపును రేవంత్ సర్కార్ రద్దు చేసింది.

# జయభేరి సినిమా



## దేవర షూటింగ్‌కు సడెన్ బ్రేక్.. మళ్లీ మొదలయ్యేది అప్పుడేనట..!

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టు దేవర. కొరటాల శివ దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ మూవీ రెండు పార్టులుగా రానుంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదని, వాయిదా పడనుందని వార్తలు హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా కొరటాల టీం హఠాత్తుగా షూటింగ్ నిలిపేసిందని తాజా టాక్. మరి ఇలాంటి పరిస్థితుల్లో దేవర షూటింగ్ మళ్లీ ఎప్పుడూ షురూ అవుతుందని ఆందోళన చెందుతున్నారు మూవీ లవర్స్. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఫిబ్రవరి రెండో వారంలో దేవర చిత్రీకరణ మొదలుకానుంది. కేవలం 30 శాతం షూటింగ్ పెండింగ్‌లో ఉండగా.. ఇది పూర్తయితే.. ఈ ఏడాది చివరిలోపు థియేటర్లలోకి రావడం ఖాయమి మరో టాక్ నడుస్తోంది. బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. దేవర రెండు పార్టులుగా వస్తోండగా.. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ AllHailTheTigerను విడుదల చేయగా.. అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో కంపోజ్ చేసిన AllHailTheTiger గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. దేవర పార్టు 1 ప్రపంచవ్యాప్తంగా 2024 ఏప్రిల్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



## రొమాంటిక్ సాంగ్ వింటూ...

'ప్రేమమ్' సినిమాతో తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. అందానికి తోడు అద్భుత నటన, ఆకట్టుకునే అభినయం, ఆశ్చర్యచకితులను చేసే హావభావాలు పలికించడంలో తనకు తానే సాటి ఈ భామ. తనకు ఇచ్చిన పాత్రల్లో ఒదిగిపోతూ తెలుగు, తమిళ, మలయాళ ప్రేక్షకులకు దగ్గరైందీ అమ్మడు. ప్రధానంగా మలయాళం, తెలుగు చిత్రాలపై దృష్టి సారిస్తుంటుంది. మూడేళ్ల తర్వాత తమిళంలో ఆమె నటించిన తన మూడో సినిమా 'సైరెన్'. ఈ చిత్రంలో జయం రవి, కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, ఆంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు చెందిన ఫస్ట్ సింగిల్ జనవరి 29న విడుదలైంది. 'నేట్రు వరై'.. అంటూ సాగే ఈ రొమాంటిక్ సాంగ్ లిరిక్స్ సగటు ప్రేక్షకుల మదిని తట్టిరేపుతున్నాయి. తమరై సాహిత్యం అందించగా, సిధ్ శ్రీరాం ఆలపించారు. ఈ 'నేట్రు వరై' గీతాన్ని జోడిస్తూ పెళ్లికూతురు గెటప్‌లో ఉన్న ఫొటోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు అనుపమ పరమేశ్వరన్. "పెళ్లికూతురుగా 'నేట్రు వరై' వింటూ కొంచెం ఉత్సాహంగా ఉన్నప్పుడు" అనే క్యాప్షన్‌తో ఉన్న ఆ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ సొగసరికి చెందిన రెండు తెలుగు (ఈగల్, టిల్లు స్కేర్), ఒక తమిళ (సైరెన్) సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. రవితేజ, కావ్యా థాపర్, అనుపమ పరమేశ్వరన్ తదితర తారాగణంతో కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'ఈగల్' ఫిబ్రవరి 9న థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తున్నది. దర్శకుడు మల్లిక్ రామ్ రూపొందించిన మరో చిత్రం 'టిల్లు స్వేర్'లోనూ ఆమె సిద్ధు జొన్నలగడ్డతో జతకట్టింది.



## కన్నప్ప కోసం కసరత్తులు

మంచు విష్ణు టైటిల్ రోల్‌ని పోషిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ప్రభాస్ శివుడి పాత్రలో నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ నెల రెండోవారంలో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది. భారీ స్థాయిలో తీర్చిదిద్దిన సెట్‌లో ప్రభాస్‌పై కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. తన పాత్ర కోసం ప్రభాస్ ఇప్పటికే కసరత్తులు పూర్తి చేశారని, ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ఆయన పాత్ర సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. అతిథి పాత్ర అయినా కథాగమనంలో కీలకంగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ 'కల్కి' 'రాజా సాబ్' చిత్రాలతో బిజీగా ఉన్నారు.

## సుకేశ్ చంద్రశేఖర్ చీకటి పనులకు బాలీవుడ్ నటి జాక్వెలిన్ కింగ్‌పిన్..!

ఆర్థిక నేరగాడు, రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో నిందితుడైన సుకేశ్ చంద్రశేఖర్ నుంచి బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్మాండెజ్ సొమ్మును తీసుకొని వినియోగించుకుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. మనీలాండరింగ్ కేసులో తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టి వేయాలని జాక్వెలిన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రీ ధర్మాసనం ముందు ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే, ఈడీ దాఖలు చేసిన అఫిడవిట్‌కు రీజాయిండర్ దాఖలు చేసేందుకు నటి తరఫు న్యాయవాది కోరారు. సుకేశ్ చంద్రశేఖర్‌తో జరిగిన ఆర్థిక లావాదేవీలపై బాలీవుడ్ నటి ఎప్పుడూ వాస్తవాలను వెల్లడించలేదని, వాస్తవాలను దాచిపెడుతూ వచ్చిందని ఈడీ అఫిడవిట్‌లో పేర్కొంది. ఇప్పటికీ ఆమె సత్యాన్ని దాస్తోందని ఆరోపించింది. సుకేశ్ చంద్రశేఖర్ మొబైల్ ఫోన్ నుంచి మొత్తం డేటాను తొలగించి.. తద్వారా సాక్ష్యాలను తారుమారు చేసింది కూడా నిజమేనని చెప్పింది. నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆస్వాదిస్తుందని ఈడీ తెలిపింది. మొదట్లో తన వాంగ్మూలంలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తాను సుకేశ్ బాధితురాలని పేర్కొంటూ నిజాలను దాచేందుకు ప్రయత్నించిందని.. విచారణలో వేధింపులను రుజువు చేసేందుకు ఎలాంటి ఆధారాలను చూపించడంలో విఫలమైందని ఈడీ స్పష్టం చేసింది. సుకేశ్ చంద్రశేఖర్ నేర నేపథ్యం గురించి ఆమెకు తెలుసునని ఈడీ చెప్పింది. తొలుత జాక్వెలి తన కుటుంబం కోసం దేశ విదేశాల నుంచి భారీ మొత్తంలో డబ్బు, విలువైన బహుమతులు అందుకున్నట్లు అంగీకరించలేదని, లగ్జరీ వస్తువులు క్రిమినల్ కార్యకలాపాల ద్వారా ఉత్పన్నమైన నేరాల ఆదాయం కాదని చెప్పిందని ఈడీ అఫిడవిట్‌లో పేర్కొన్నది. ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన కేసులో తనను ప్రాసిక్యూషన్ సాక్షిగా హాజరుపరిచారని, నిందితుడిగా నేర్చలేదని జాక్వెలిన్ చేసిన వాదనలను ఈడీ కొట్టిపడేసింది. చంద్రశేఖర్ నేర చరిత్ర గురించి, లీనా మారియా పాల్ అతని భార్య అనే విషయం కూడా బాగా తెలుసునని, అయినా సంబంధాన్ని కొనసాగిస్తూ ఆర్థిక ప్రయోజనాలను జాక్వెలిన్ పొందినట్లుగా ఈడీ చెప్పింది.





## ఆ విషయంలో బాధపడ్డా!

'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన మరాఠీ భామ మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇటు తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సత్తాచాటుతున్నది. కెరీర్ ఆరంభం నుంచి కథాబలమున్న చిత్రాల్లో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉన్నా..ఆ తరహా సినిమాల్లో డ్యాన్స్‌కు స్కోప్ లేకపోవడంతో తాను బాధపడ్డానని చెప్పింది మృణాల్ ఠాకూర్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'హృతిక్‌రోషన్‌తో 'సూపర్ 30'లో నటించా. తను మంచి డ్యాన్సర్. అయితే ఆ సినిమా ఎద్యుకేషన్ నేపథ్య కథాంశం కావడం వల్ల డ్యాన్స్‌కు ఆస్కారం లేకుండా పోయింది. 'జెర్సీ' సినిమాలో షాహిద్‌కపూర్‌తో కలిసి నటించాను. ఆ సినిమాలో కూడా నృత్యాలకు అంతగా ప్రాధాన్యత లేదు. మంచి డ్యాన్సర్స్ అయిన హీరోల పక్కన డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని చాలాసార్లు బాధపడ్డా. అందుకే తెర వెనక డ్యాన్సులు చేస్తూ సోషల్‌మీడియాలో అభిమానులతో పంచుకుంటాను' అని చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీస్టార్' చిత్రంలో నటిస్తున్నది. ఈ సినిమాలో నృత్యాలకు చాలా ప్రాధాన్యత ఉందని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com